

పార్టీలో చేరిన యువకులకు గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

# కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

- రౌడీలు, గుండాలు వస్తున్నారు.. ప్రజలు ఆలోచించి ఓటు వేయండి
- నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేశా..
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య బీఆర్‌ఎస్‌లో చేరిక
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

ఖిలావరంగల్, నవంబర్ 1: బీఆర్‌ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి.. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండాను భారీ మెజార్టీతో ఎగురవేయాలని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పిలుపునిచ్చారు. పడమరకోట అమరవీరుల స్తూపం వద్ద కార్పొరేటర్ బైరబోయిన ఉమ, మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్‌యాదవ్ ఏర్పాటు చేసిన చేరికల సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్థానికులు, కార్యకర్తలు మెట్టుదర్వాజ వద్దకు ఎదురేగి డప్పుచప్పుళ్ల మధ్య పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బొడ్రాయి వరకు ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి, అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత నన్నపునేని మాట్లాడుతూ రౌడీలు, గుండాలు వస్తున్నారు.. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. తాను తూర్పును అద్భుతంగా అభివృద్ధి చేశానని, తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నదన్నారు. ప్రశాంతంగా ఉన్న ఓరుగల్లులో రౌడీయిజం, గూండాయిజం ఉండొద్దని, అలాంటి వారిని ప్రజలు తిరస్కరించాలని కోరారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేసే అభ్యర్థి ఇక్కడ ఒకలాగా, పరకాలకు వెళ్లినప్పుడు మరోలా మాట్లాడారని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని వచ్చారని ప్రశ్నించారు. అనంతరం ఖిలావరంగల్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజబోయిన యాకయ్య కార్పొరేటర్ బైరబోయిన ఉమ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. నన్నపునేని ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 30 ఏళ్లపాటు కాంగ్రెస్‌కు సుదీర్ఘ సేవలందించిన ఆయన ప్రస్తుత తరుణంలో బీఆర్‌ఎస్ వల్లే అభివృద్ధి సాధ్యమని పార్టీలో చేరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే, స్వతంత్ర అభ్యర్థిగా కార్పొరేటర్‌కు పోటీ చేసిన శ్రవంతి, మరో యూనియన్ నాయకుడు యాకొబుతోపాటు 150 మంది కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు తోటకూరి నర్సయ్య, బండి బాబురావు, గుమస్తాల సంఘం అధ్యక్షుడు ఇనుముల మల్లేశం, ప్రధాన కార్యదర్శి సులగం వేణుగోపాల్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు కట్టమల్లు, గజ్జల రామకృష్ణ, మిరిపెల్లి రాజు, బొల్లం కార్తీక్, రావుల రాజేశ్, నలిగంటి ప్రేమ్‌సాగర్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ ఖాయం**

కరీమాబాద్: తెలంగాణలో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఫోర్టురోడ్డులోని క్యాంపు కార్యాలయంలో బుధవారం సింగిరి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పలువురు యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా నన్నపునేని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు, యువకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. యువతకు అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎవరెన్ని కుట్రలు చేసినా తెలంగాణలో మరోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. తాను కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని నన్నపునేని కోరారు.

# కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు



నల్లబెల్లి: కన్నారావుపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

- 'గ్యారంటీ' పేరుతో మోసం
- రాష్ట్రాభివృద్ధి బీఆర్‌ఎస్‌కే సాధ్యం
- ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన ముస్లింలు, కాంగ్రెస్, బీజేపీ నేతలు

నర్సంపేట, నవంబర్ 1: కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో 14వ వార్డుకు చెందిన ముస్లింలు బుధవారం పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ చెప్పే మాయ మాటలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బీఆర్‌ఎస్, సీఎం కేసీఆర్ ముస్లిం మైనార్టీలకు అండగా ఉన్నారని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధి బీఆర్‌ఎస్ సర్కారుకే సాధ్యమన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో పాలన అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. తాను నర్సంపేట డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు. ఒక టర్మ్ ఎమ్మెల్యేగా గెలిచినందుకే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని, మరోసారి గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నియోజకవర్గానికి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. 14వ వార్డుకు చెందిన రశీద్, రియాజ్, మహబూబ్, బుడెన్, సర్వర్, జావిద్, రషీద్, ఇమ్రాన్, అఫ్రీద్, షరీఫ్, అజీత్, యాకూబ్, తాజ్, ప్రభాస్, గణేశ్, అహ్మద్, జమీల్, సమీర్, ఖాజా, మసూద్, అక్బర్, యాకూబ్, మహ్మద్, పాషా, ఇమ్రాన్, సోను, నజాముద్దీన్, మున్వర్, శ్రవణ్, షహీద్, యాకూబ్, శివ, రాము, బాబా, ఫజల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నల్లా మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

**అన్ని రంగాల్లో అభివృద్ధి**

నర్సంపేట రూరల్/నెక్కొండ/నల్లబెల్లి/ఖానాపురం: సీఎం కేసీఆర్ సహకారంతో నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో గురిజాలలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన కొర్ర వీరభద్రు, బానోత్ నాగరాజు, బానోత్ సురేశ్, బోడ రోహిత్, బానోత్ అనిల్, జక్కుల రాజుతోపాటు మరికొందరు పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ గొడిశాల మమత-సదానందంగౌడ్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం, కడగండ్ల రాము, కడగండ్ల రాజు, పత్రి పవన్‌కల్యాణ్, సోషల్ మీడియా వారియర్ రేకుల భరత్, గుగులోత్ శ్రీను, చుండు నవీన్ పాల్గొన్నారు. అంతేకాకుండా నెక్కొండ మండలం టేకులకుంట ఇంద్యా తండాకు చెందిన 30 కాంగ్రెస్ కుటుంబాలు పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరాయి. పార్టీలో చేరిన వారిలో భూక్యా మోహన్, ప్రతాప్, గుగులోత్ భాస్కర్, హచ్చి, బాలి, లకావత్ సుమన్, నవీన్, భూక్యా కమలమ్మ, గుగులోత్ వెంకన్న, బానోత్ వీరన్న, బానోత్ వెంకటేశ్, భూక్యా బిక్యా, భూక్యా వాగ్య, భూక్యా కిషన్, లకావత్ నరసింహ, భూక్యా మంగమ్మ, లకావత్ రంగమ్మ, బానోత్ వెంకన్న, బోడ బుజ్జి, భూక్యా చిలకమ్మ, బానోత్ కమలమ్మ, లకావత్ భిక్షపతి, శ్రీను, భూక్యా శ్రీను, శ్రీనివాస్, బద్రి ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రవీందర్, భద్రయ్య పాల్గొన్నారు. అలాగే, నల్లబెల్లి మండలంలోని కన్నారావుపేట, బుచ్చిరెడ్డిపల్లె, రుద్రగూడెంలోని కాంగ్రెస్, బీజేపీకి చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ చేరాయి. పార్టీలో చేరిన వారిలో పులిగుజ్జుల రాజమల్లు, గడ్డం కుమారస్వామి, భూక్యా అశోక్, జాటోత్ కిషన్, భూక్యా రమేశ్, బానోత్ యాకూబ్, గుగులోత్ సైదులు, జగన్, రాజ్‌కుమార్, రామ్‌సింగ్, దేవ్‌సింగ్‌తోపాటు మరో పది మంది ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు కోటిలింగాచారి, తంగెళ్ల నిర్మలా రవీందర్‌రెడ్డి, సునావత్ వెంకన్న నాయక్, హరినాద్‌సింగ్, ఇంగ్లి శివాజీ, ఎం రవి కుమార్, బాలోజీ పాల్గొన్నారు. అంతేకాకుండా ఖానాపురం మండలం ధర్మారావుపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో ముదురు కుమారస్వామి, కొనకటి దేవేందర్, శీలం రాములు, దేవేందర్‌రావు, వెంకన్న, రమేశ్, కొమ్మాలు, సతీశ్, రంజిత్, అనిల్, మోహన్, ఎల్లస్వామి, సాంబరాజుతోపాటు 50 మంది ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, వెన్ను పూర్ణచందర్, మేకల కుమారస్వామి, మేడి సమ్మయ్య, నవీన్, వెన్ను సమ్మయ్య, కత్తుల వెంకటేశ్వర్‌రావు, కరుణాకర్ పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్ గెలుపును కోరుకుంటున్నారు..**

చెన్నారావుపేట: రాష్ట్రంలో ప్రజలందరూ బీఆర్‌ఎస్ గెలుపును కోరుకుంటున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. తిమ్మరాయిన్‌పహాడ్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సంక్షేమంతోపాటు అన్ని సామాజిక వర్గాల అభివృద్ధే ధ్యేయంగా కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తున్నామన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ప్రతిపక్షంలో నాయకులు, కార్యకర్తలు ఖాళీ అవుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజలు తిరుగులేని ఆధిక్యం అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ యూత్ మండల కన్వీనర్ కంది కృష్ణచైతన్యరెడ్డి, నాయకులు బద్దు నాయక్, మూడు రమేశ్ పాల్గొన్నారు.

# హత్యా రాజకీయాలను ఖండిస్తున్నాం

- కాంగ్రెస్ నాయకుల్లారా ఖబడ్దార్..
- దాడులు చేస్తే ఊరుకునేది లేదు
- ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
- అభివృద్ధి కావాలా.. అరాచక శక్తులు కావాలో ప్రజలు ఆలోచించాలి
- తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ఖిలావరంగల్, నవంబర్ 1: దుబ్బాకలో పార్లమెంటు సభ్యుడు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని తూర్పు నియోజకవర్గ ప్రజల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. బుధవారం సాయంత్రం శివనగర్‌లోని సాయి కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హత్యాయత్నాన్ని తీవ్రంగా పరిగణిస్తూ ఎలక్షన్ కమిషన్, పోలీసులు దర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో అల్లకల్లోలాలు సృష్టించి హత్యా రాజకీయాలు చేసైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ చూస్తున్నని ఆరోపించారు. హస్తం పార్టీ అధికార దాహంతో తెలంగాణను తమ చేతిలోకి తీసుకోవాలని కుట్ర చేస్తున్నదని విమర్శించారు. అమానుషంగా దాడులు చేసే కాంగ్రెస్ నాయకులు ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. ఎంతో మంది అమరుల త్యాగ ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో బీజేపీ కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతూ వైషమ్యాలను సృష్టిస్తున్నదని విమర్శించారు.

**గూండాయిజం మనకొద్దు..**

గూండాయిజం, రౌడీయిజం చేసి తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారని, ప్రజలు గమనించాలని నన్నపునేని కోరారు. పదేళ్ల అధికారంలో లేక ఆగమాగం అవుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు కోరుకున్న విధంగా నాయకులు ఉండాలే తప్ప ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడొద్దని హితవుపలికారు. బీఆర్‌ఎస్ నాయకులు శాంతియుతంగా తమ ప్రచారాన్ని, ప్రజల మధ్య బంధాన్ని కొనసాగిస్తూ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి రాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ అభ్యర్థి అహంకారంతో బీసీ బిడ్డనైన తనను ఇష్టానుసారంగా దుర్భాషలాడి ప్రజల్లో చిల్లరగాళ్లు అంటూ గుండాయిజం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజాసంక్షేమ పాలన గొప్పగా జరుగుతున్నదన్నారు. అభివృద్ధిలో తెలంగాణ వేగవంతంగా ముందుకు సాగుతున్నట్లు కొనియాడారు. వేగంగా జరిగే అభివృద్ధి కావాలా.. లేక అరాచక శక్తులు కావాలో ప్రజలు ఆలోచించుకోవాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ఈ అరాచక శక్తులన్నీ ఒకటై తెలంగాణ రాష్ట్రాన్ని, వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని ఆగం చేయాలని చూస్తున్నారయన్నారు. కారుగుర్తుపై ఓటు వేసి బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి హ్యాట్రిక్ అందించాలని ప్రజలను కోరారు. సమావేశంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్‌ఎస్ డివిజన్ల అధ్యక్షులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

SVS GROUP OF INSTITUTIONS
HANAMKONDA, TS - 506 015.
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTU Hyderabad)
Phone No. 9391949237
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH, Hyderabad)
TSICET 2023-24 SPOT ADMISSIONS
Applications are invited from the eligible candidates, who have not yet taken admission into M.B.A. Course, The Vacant Seats will be filled as per the guidelines given by The Convenor, TSICET-2023. Eligible candidates should attend the spot admission along with all relevant original certificates on 04/11/2023 at 10:30 A.M.
Date: 01/11/2023 Sd/- Secretary